# బీఆర్ఎస్ పేదల ప్రభుత్వం

- వారి సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి
- అన్ని వర్గాల అభివృద్ధే బీఆర్ఎస్ సర్కారు ధ్యేయం
- వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్
- లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూం ఇండ్ల ప్రొసీడింగ్ కాపీ అందజేత



డబుల్ బెడ్రూం ప్రొసీడింగ్ కాపీని అందజేస్తున్న అరూరి

పర్వతగిరి, జూలై 3: బీఆర్ఎస్ పేదల ప్రభుత్వమని, నిరుపేదలకు ఎల్లవేళలా అండగా ఉంటుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ అన్నారు. మండలంలోని నారాయణపురంలోని ఎస్సీకాలనీకి సంబంధించిన 70 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూం గృహాల ప్రొసీడింగ్ కాపీని సోమవారం ఎమ్మెల్యే మండలకేంద్రంలో అందించారు. ఈ సందర్భంగా అరూరి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పేద ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. అన్ని వర్గాల అభివృద్ధి కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని గుర్తుచేశారు. అనంతరం డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణానికి సహకరించిన ఎమ్మెల్యే అరూరి రమేశ్‌కు లబ్ధిదారుల తరఫున సర్పంచ్ రామ్మోహన్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వరంగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పట్టపురం ఏకాంతంగౌడ్, సర్పంచ్ కొత్తూరు రామ్మోహన్, నాయకులు సమ్మయ్యగౌడ్, సీత్యానాయక్ పాల్గొన్నారు.

**సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..**

కాశీబుగ్గ/నయీంనగర్: గ్రేటర్ వరంగల్‌లోని 3వ డివిజన్ పైడిపల్లిలో సోమవారం ఎమ్మెల్యే అరూరి రమేశ్ నలుగురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అరూరి స్వయంగా బాధితల ఇండ్లకు వెళ్లి రూ. 2,50,000 విలువైన చెక్కులను అందించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జన్ను షీభారాణి, హనుమకొండ పీఏసీఎస్ చైర్మన్ ఇట్యాల హరికృష్ణ, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు, పీఏసీఎస్ డైరెక్టర్ నేరెళ్ల రాజు, సీనియర్ నాయకులు ఎల్లావుల కుమార్‌యాదవ్, జన్ను అనిల్‌కుమార్, ఇట్యాల సతీశ్, లింగం కోటి, జన్ను సారంగపాణి పాల్గొన్నారు. అలాగే, గేటర్ వరంగల్ 45వ డివిజన్ తరాలపల్లికి చెందిన మంద తిరుపతయ్య చికిత్స కోసం సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ. 2.50 లక్షల విలువైన ఎల్‌వోసీని హనుమకొండ ప్రశాంత్‌నగర్‌లోని ఆయన నివాసంలో అరూరి బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వర్‌రావు, డివిజన్ ప్రెసిడెంట్ రమేశ్, పీఏసీఎస్ చైర్మన్ ఊకంటి వనంరెడ్డి పాల్గొన్నారు.



ఎల్‌వోసీ అందజేస్తున్న ఎమ్మెల్యే అరూరి రమేశ్



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

# దివ్యాంగులకు రాష్ట్ర సర్కారు అండ

- ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్
- ఇద్దరు లబ్ధిదారులకు ఎలక్ట్రిక్ వీల్‌చైర్ల అందజేత

గిర్మాజీపేట, జూలై 3: దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తున్నదని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని పోచమ్మమైదాన్ ప్రాంతానికి చెందిన మహ్మద్ ఖాజామోహిన్, రఘురాం అంగవైకల్యంతో బాధపడుతుండగా, తెలంగాణ దివ్యాంగుల కార్పొరేషన్ ద్వారా వారికి రూ. 2 లక్షల విలువైన రెండు ఎలక్ట్రిక్ వీల్‌చైర్లు మంజూరయ్యాయి. ఈ మేరకు సోమవారం ఎమ్మెల్యే శివనగర్‌లోని తన క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వీల్‌చైర్లను అందుకున్న వారు సంతోషంతో ఎమ్మెల్యే నరేందర్, బీఆర్ఎస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే ఈ నెల 8న పోచమ్మమైదాన్ అబ్బూస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న వరంగల్ క్రిస్టియన్స్ సొసైటీ ప్రారంభోత్సవానికి సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎనుమాముల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుమికి రమేశ్ బాబు, మాజీ కార్పొరేటర్ కొంతం మోహన్, జెడ్ఆర్‌సీసీ మెంబర్ చింతాకుల సునీల్, క్రిస్టియన్ సొసైటీ చైర్మన్ సరిగొయ్యల దీన్‌దయాల్, అధ్యక్షులు అరుణ్‌జేమ్స్, సాల్మన్‌రాజ్, సామ్యూల్, గాబ్రియల్, మహేందర్‌పాల్, ఎంఎస్ రాజు, ఏలియా, అబ్రహం, వినోద్‌కుమార్, వినయ్‌కుమార్ పాల్గొన్నారు.

# 1,41,304 మందికి 'రైతుబంధు'

- రూ. 105.34 కోట్ల పంట పెట్టుబడి సాయం పంపిణీ
- తాజాగా 2,648 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ



వరంగల్, జూలై 3(నమస్తేతెలంగాణ): రైతుబంధు పథకం ద్వారా జిల్లాలో పంట పెట్టుబడి సాయం అందిన రైతుల సంఖ్య 1,41,304కు చేరింది. తాజాగా సోమవారం 2,648 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో తెలంగాణ ప్రభుత్వం రూ. 4.21 కోట్లను జమ చేసింది. దీంతో ఈ సీజన్‌లో ఆర్థిక సాయం పంపిణీ రూ. 105.34 కోట్లు దాటింది. గత శనివారం వరకు జిల్లాలో ఐదెకరాల్లోపు వ్యవసాయ భూమి ఉన్న 1,38,656 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ. 101,13,13,085 ప్రభుత్వం జమ చేసింది. సోమవారం ఆరెకరాల్లోపు భూమి ఉన్న 2,648 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ. 4,21,17,846 పంట పెట్టుబడి సాయాన్ని జమ చేసినట్లు వ్యవసాయశాఖ ప్రకటించింది. ఈ వానకాలం తొలి విడుత జిల్లాలో 1,57,669 మంది రైతులకు రూ. 140,14,41,694 ఆర్థిక సాయాన్ని అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఇప్పటికే 1,47,943 మంది రైతుల కోసం రైతుబంధు పథకం ద్వారా రూ. 120,43,29,584 పంట పెట్టుబడి సాయం విడుదల చేసింది. ట్రెజరీకి చేరిన ఈ నిధుల నుంచి 1,41,304 మంది బ్యాంకు ఖాతాల్లో ఇప్పటివరకు రూ. 105,34,30,931 జమ చేసింది. మంగళవారం ఏడెకరాల్లోపు భూమి ఉన్న రైతుల బ్యాంకు ఖాతాల్లో పంట పెట్టుబడి సాయం జమ కానుంది.



గిర్మాజీపేట: విశాలాక్షి అన్నపూర్ణాదేవి అమ్మవారు



కాశీబుగ్గ: శ్రీబంగారు మైసమ్మ



మట్టెవాడలో శాకంబరీ ఉత్సవాల్లో పాల్గొన్న మహిళలు

# శాకంబరీగా అమ్మవార్లు

గిర్మాజీపేట/కాశీబుగ్గ/పోచమ్మమైదాన్, జూలై 3: స్టేషన్‌రోడ్ ఆకారపువారి గుడి ప్రధాన అర్చకుడు లంకా శివకుమార్‌శర్మ ఆధ్వర్యంలో ఆషాఢ శుద్ధ పౌర్ణమి సందర్భంగా విశాలాక్షి అన్నపూర్ణాదేవిని పండ్లు, కూరగాయలతో అలంకరించారు. ఈ సందర్భంగా శాకంబరీ అలంకరణతో ఉన్న అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు. అలాగే, గురుపౌర్ణమి సందర్భంగా రామన్నపేటలోని శ్రీరామలింగేశ్వరాలయ ఆవరణలో భక్తులకు ట్రస్ట్ బోర్డు చైర్మన్ అప్పరాజు రాజు ఆధ్వర్యంలో ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో అర్చకులు రాపాక జగన్మోహన్‌శర్మ, ఆలయ ఫౌండర్, ట్రస్టీ ఆకారపు హరీశ్-స్వాతి దంపతులు, భక్తులు నాగలక్ష్మి, సుధామిని, జానకి, సునీత, శార్వాణి, అరుణ, విజయ, పద్మజ పాల్గొన్నారు. కాశీబుగ్గలోని శ్రీబంగారు మైసమ్మను శాకంబరీ రూపంలో అలంకరించారు. కార్యక్రమంలో ప్రధాన పూజారి వెల్దండి ఓంకార్, స్థానికులు కుడికాల కోటేశ్వర్, మామిడాల సతీశ్ కట్టర్, కూచన రవీందర్, నల్ల సతీశ్, యుగేంధర్, వెల్దండి దామోదర్, నోముల రాజేశ్వర్, కే శ్రీనాథ్, టీ భాస్కర్, బిట్ల వెంకటరత్నం, పిల్ల వెంకట్, రామ భాస్కర్, నలువెల అజయ్ పాల్గొన్నారు. ఏవీవీ వాకర్స్ మహిళా సభ్యులు మట్టెవాడలో లలిత అమ్మవారిని కూరగాయలతో శాకంబరీగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సర్వేశ్వరి, వాసవీ, శ్రుతికీర్తి, మంజుల, కుసుమ పాల్గొన్నారు.

# టీటీడీ ఆధ్వర్యంలో సత్యనారాయణస్వామి వ్రతాలు

పోచమ్మమైదాన్, జూలై 3: టీటీడీ ఆధ్వర్యంలో శ్రీసత్యనారాయణస్వామి వ్రతాలను హనుమకొండలో సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో బాలసముద్రంలోని శ్రీసీతారామ ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో సామూహికంగా సత్యనారాయణ స్వామి వ్రతాలను జరిపారు. ఈ వ్రతంలో 70 జంటలు పాల్గొని, భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసినట్లు ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో టీటీడీ కార్యక్రమ నిర్వాహకులు రామిరెడ్డి కృష్ణమూర్తి, ఆలయ కమిటీ అధ్యక్షురాలు పి.అరుణరెడ్డి, కార్యదర్శి స్వాతిశ్రీ, అర్చకులు డింగిరి శ్రీనివాస్, ఆచార్యులు కనపర్తి నీరజ, ఆలయ పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.



సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహిస్తున్న భక్తులు

# గ్రామీణ ఆవిష్కర్తలను ప్రోత్సహించేందుకు ఇన్నోవేటర్

**అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే**

ఖిలావరంగల్, జూలై 3: గ్రామీణ ఆవిష్కర్తలను ప్రోత్సహించేందుకు ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం ఇంటింటా ఇన్నోవేటర్ వాల్ పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించారు. బుధవారంలోగా కొత్త ఆవిష్కరణలను పంపించాలన్నారు. ఆవిష్కరణలు పంపించే వారు రెండు నిమిషాల వీడియో, ఆరు వాక్యాలు, పేరు, గ్రామం, మండలం, జిల్లా పేరుతో పాటు చదువుతున్న తరగతి, వయస్సు తదితర వివరాలను 9100678543 నంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపించాలని సూచించారు. రాష్ట్రస్థాయిలో ఎంపికైన ఆవిష్కరణలను ఆగస్టు 15న ఇన్నోవేటర్ స్టాళ్లలో ప్రదర్శిస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని ఆవిష్కర్తలు వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీవత్స కోట, ఆర్డీవో మహేందర్‌జీ, డీఈవో వాసంతి, డీఆర్డీఏ సంపత్‌రావు, డీఏవో ఉషాదయాళ్, డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటరమణ పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ సెల్‌కు 67 దరఖాస్తులు

ఖిలావరంగల్, జూలై 3: కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌సెల్‌కు 67 దరఖాస్తులు వచ్చాయి. భూ సమస్యలకు సంబంధించి 21, డీటీడీవో 2, జీడబ్ల్యూఎంసీ 3, కలెక్టరేట్ ఈ సెక్షన్ 3, కుడా, డీఎండబ్ల్యూవో, వరంగల్ ఆర్డీవో, విద్యాశాఖకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బాధితులు అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకాడే, శ్రీవత్స కోటకు వినతిపత్రాలు అందజేశారు. కాగా, ప్రజలు తమ సమస్యలను గ్రీవెన్స్‌కు వచ్చి పరిష్కరించుకోవాలని అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ సూచించారు. కార్యక్రమంలో వరంగల్ ఆర్డీవో మహేందర్‌జీ, నర్సంపేట ఆర్డీవో శ్రీనివాసులు, డీఆర్డీఏ సంపత్‌రావు పాల్గొన్నారు.



దరఖాస్తులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ, శ్రీవత్స కోట